క్లుప్తంగా

విద్యాసామగ్రి వితరణ


విద్యాసామగ్రి అందిస్తున్న దాత చంద్రయ్య

విజయపురం (నగరి): మండలంలోని ఎల్లస ముద్రం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు చంద్రయ్య బుధవారం విద్యాసామగ్రి అందించారు. నోటుపుస్తకాలు, పెన్సిల్‌తో పాటు ప్యాడ్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యాకానుకతో పాటు దాతలు అందించే విద్యాసామగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళులు


నివాళులు అర్పిస్తున్న రాంప్రసాద్ రెడ్డి

నిండ్ర: మండలంలోని ఓరూరుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జయమ్మ బుధవారం మృతి చెందారు. విషయం తెలిసి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి గ్రామానికి చేరుకుని జయమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారుడు మురళీకృష్ణను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు స్థానిక ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ దుర్గాదేవి, శుభ, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్యామ్‌లాల్, మండల కన్వీనర్ వేణురాజు, తదితరులు ఉన్నారు.

ఐరన్ మాత్రలతో రక్తహీనత దూరం

పాలసముద్రం: పిల్లల్లో రక్తహీనత తొలగించేందుకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఎంతగానో దోహదపడతాయని వైద్యాధికారి మోహన్‌కృష్ణ తెలిపారు. బుధవారం పాలసముద్రం ఆరోగ్య ఉపకేంద్రంలో చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు, గర్భిణులు, బాలింతలకు సీహెచ్‌ఓ జ్ఞానశేఖర్ సమక్షంలో ఉచిత వైద్యపరీక్షలు కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మోహన్‌కృష్ణ మాట్లాడుతూ పిల్లల్లో రక్తహీనత తొలగాలంటే తప్పకుండా ఐరన్ మాత్రలు ఇవ్వాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు వేయడం ద్వారా పిల్లలకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అనంతరం గర్భిణులు, పిల్లలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

నేడు మాదిగల సమావేశం

నగరి: ఉమ్మడి చిత్తూరు జిల్లా మాదిగల సమావేశం విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నగరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగలూరి కృష్ణమాదిగ అన్నారు. బుధవారం రాత్రి కేజీ కుప్పంలో ఎమ్మార్పీఎస్ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. గురువారం చిత్తూరులోని బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సమావేశం జరుగుతుందని అందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి


ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎంపీపీ దీప

నిండ్ర: ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలన్నదే సీఎం జగనన్న లక్ష్యమని ఎంపీపీ దీప అన్నారు. బుధవారం మండలంలోని అత్తూరు ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత స్థాయి చదువులు అందించడం ద్వారా వారు జీవితంలో రాణిస్తారన్న తపనతో ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదుతో పాటు ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, ఎంఈఓ శ్రీధర్‌రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

నగరి: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం నేషనల్ సెంట్రల్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ వారు క్విజ్‌పోటీలు నిర్వహించారు. స్థానిక పీసీఎన్ స్కూల్‌లో జరిగిన ఈ పోటీలను ఎంఈఓ శ్రీదేవి ప్రారంభించారు. 12 స్కూళ్ల నుంచి పాఠశాలకు ఇద్దరు చొప్పున 24 మందిని ఎంపిక చేసి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. విజేతలకు తమ బ్యాంకు ద్వారా ఆర్థికసాయం అందిస్తామని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ జగదీష్ ప్రకటించారు.

విద్యార్థులకు అనుగుణంగా బోధించాలి

విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన ఉండాలని ఎంఈఓ శ్రీదేవి అన్నారు. బుధవారం మండలస్థాయి టీఏఆర్‌ఎల్ (టీచింగ్ అట్ ది రైట్ లెవల్) ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పిల్లల స్థాయిలకు అనుగుణంగా బోధన జరగాలన్నారు. టీచర్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఆరోగ్య యోగం

- యోగా మన సంస్కృతిలో ఒక భాగం
- మానసిక, శారీరక ప్రశాంతత
- వందేళ్ల ఆరోగ్యమయమైన జీవితానికి చిరునామా యోగా
- అట్టహాసంగా యోగా డే


పుత్తూరులో ఆసనాలు వేస్తున్న జడ్జిలు

పుత్తూరు రూరల్: భారతీయ సంస్కృతిలో యోగా ఒక భాగమని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి ఎస్.సీ.రాఘవేంద్ర అన్నారు. బుధవారం స్థానిక సబ్ కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. ఆరోగ్యం ఉంటేనే సంతోషకర జీవితాన్ని గడపగలమన్నారు. యోగా మాస్టర్ పర్యవేక్షణలో న్యాయవాదులు, ఔత్సాహకులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి జానకి, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

యోగా మాస్టర్ కార్తిక్ సూచనలతో అధ్యాపకులు, విద్యార్థులు ఆసనాలు వేశారు. అనంతరం ప్రిన్సిపల్ జి.శ్రీనివాసులురెడ్డి, అధ్యాపకులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

రాస్ మహిళా సభ్యులచే..

స్థానిక రాస్ మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని త్రినేత్ర పిరమిడ్ ధ్యాన మందిరంలో యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. రాస్ జన్‌శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో యోగా గురువులు తిరుమలరాజు, జయచంద్రలు మహిళలచే యోగాసనాలు వేయించారు.

నగరిలో..

నగరి: యోగా వ్యాధినిరోధక శక్తిని పెంచుతుందని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అధ్యాపకులకు, విద్యార్థులకు యోగాసనాలపై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన అద్భుతమైన బహుమతి యోగా అన్నారు. శారీరక, మానసిక రోగాలను నయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ భాస్కర్‌రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోపి, అధ్యాపకులు పాల్గొన్నారు. స్థానిక జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టులో సీనియర్ న్యాయవాది సోమసుందరం యోగా డేను పురస్కరించుకుని సిబ్బందికి ప్రాణాయామంపై అవగాహన కల్పించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక కేవీకే మైదానంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు నగరి పట్టణంలోని శ్రీపార్వతి పరమేశ్వరా మెర్కబా క్రిస్టల్ పిరమిడ్ యోగా సెంటర్‌లో ధ్యానం, ప్రాణాయామం చేశారు.


విజయపురం: యోగా చేస్తున్న విద్యార్థులు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

విజయపురం (నగరి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం అని ఉపాధి హామీ ఏపీఓ బబిత అన్నారు. బుధవారం యోగా దినోత్సవంలో భాగంగా బూచివానత్తంలో ఉపాధి కూలీలకు యోగా శిక్షణ ఇచ్చారు. వందేళ్లు ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ యోగా చేయాలని శ్రీహరిపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటమరాజు తెలిపారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: మండలంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలు యోగాపై అవగాహన పెంచుకోవాలని సర్పంచ్ అయ్యప్ప, పంచాయతీ కార్యదర్శి సరేష్ తెలిపారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఏపీఓ అనుషా ఆధ్వర్యంలో కూలీలకు యోగాసనాలు వేయించారు. అనంతరం ఉపాధిహామీ కూలీలు, ఉపాధి హామీ సిబ్బంది కలసి యోగా చేసి ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రంగనాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: మండలంలోని చవటగుంట డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ అన్నపూర్ణ శారద యోగాపై అవగాహన కల్పించారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: యోగాసనాలతో దీర్ఘకాలిక రోగాలకు చెక్ పెట్టవచ్చని పిజికల్ డైరెక్టర్(పీడీ) మాండవ్య అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయుడు మాధవరెడ్డి మాట్లాడుతూ శ్వాస మీద ధ్యాస పెడుతూ యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. మండల పరిధిలోని డీఎం పురం ఉన్నత పాఠశాలలో పీడీ తిరుమలరాజు, ఆర్కేఎస్సార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, డైట్ కళాశాలల్లో కూడా యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.




నగరి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగాసనాలపై శిక్షణ, విద్యార్థులు, పుత్తూరులో రాస్ ఆధ్వర్యంలో మహిళల యోగాసనాలు, నగరి: పిరమిడ్ సెంటర్‌లో ధ్యానం చేస్తున్న క్రీడాకారులు


నగరి: జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రాణాయానంపై శిక్షణ,


పాలసముద్రంలో...


అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ అన్నపూర్ణశారద

యోగాతో మానసిక ప్రశాంతత


ఉపాధి కూలీలతో యోగాలో పాల్గొన్న డ్వామా పీడీ గంగాభవాని

పెనుమూరు (చిత్తూరు అగ్రికల్చర్): నిత్యం యోగా చేయడం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందవచ్చని డ్వామా పీడీ గంగాభవాని తెలిపారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని లక్కలపూడివాండ్లవూరు గ్రామం వద్ద చేపడుతున్న అమృత్ సరోవర్ పనుల వద్ద ఉపాధి హామీ కూలీలతో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో ప్రతిరోజు అరగంట పాటు యోగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీడీ సుబ్రమణ్యం, ఏపీఓ గుణశేఖర్, ఈసీ సతీష్‌బాబు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

విజయపురం (నగరి): మండలంలోని శ్రీహరిపురం ఉన్నత పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళ్లిన మురళి, వరలక్ష్మి, పుష్పావతి, జయశీల, సురలక్ష్మిని బుధవారం ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలతో సత్కరించారు. పాఠశాల అభివృద్ధిలో తమ వంతు సాయం అందించారని, విద్యార్థులకు మంచి విద్యను అందించారని గుర్తు చేశారు.

నేడు జగనన్న సురక్షపై సమీక్ష

నగరి: జగనన్న సురక్ష కార్యక్రమంపై గురువారం మంత్రి ఆర్‌కే రోజా సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. స్థానిక మినిస్టర్ గారి క్యాంపు కార్యాలయంలో ఉదయం 9:30 గంటలకు నగరి మున్సిపాలిటీ సంబంధించి, మధ్యాహ్నం 3.30 గంటలకు నిండ్ర మండలానికి సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమంపై చర్చించనున్నారు. ప్రజాప్రతినిధులు, స్టేట్ డైరెక్టర్లు, ఆలయ బోర్డు చైర్మన్లు, డైరెక్టర్లు, సచివాలయ కన్వీనర్లతో సమీక్ష నిర్వహించనున్నారు.

జగనన్న సురక్షపై అవగాహన


జగనన్న సురక్షపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ మోహన్‌మురళి

కార్వేటినగరం: మండలవ్యాప్తంగా ప్రజా సమస్యలను విధిగా గుర్తించి పరిష్కరించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని ఎంపీడీఓ మోహన్‌మురళి అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ విద్యాసంక్షేమ కార్యదర్శులు వలంటీర్లకు జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జగనన్న సురక్ష పేరుతో ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో 11 రకాల సర్వీసులను ప్రభుత్వం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. డాక్యుమెంటేషన్ సర్టిఫికెట్, ప్రభుత్వ పథకాలు, అర్హతలు తదితర వాటికి సంబంధించి మండల అధికారులు క్యాంపులు నిర్వహిస్తారని, సమస్యలు ఉన్నవారిని గుర్తించి సచివాలయం వద్ద తీసుకొచ్చి వారికి కావాల్సిన ధ్రువపత్రాలు, డాక్యుమెంట్లను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్‌రాజు, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు పలువురు పాల్గొన్నారు.

కుష్టు సర్వే వేగవంతం చేయాలి

విజయపురం(నగరి): ఈ నెల 26వ తేదీ నుంచి ఇంటింటా కుష్టు సర్వే చేపట్టాలని డాక్టర్ సోమశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన కుష్టు వ్యాధి సర్వేపై ఏఎన్ఎం, ఆశావర్కర్లకు శిక్షణ ఇచ్చారు. ఇంటింటికీ వెళ్లి కుష్టు సర్వే చేపట్టాలని తెలిపారు. చర్మంపై స్పర్శలేని రాగి రంగులు ఉన్న మచ్చలు చర్మలు పొడిగా ఉండడం, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం వంటి లక్షణాలు ఉంటాయని, అలాగే కుష్టుపై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. కుష్టు అంటు వ్యాధి కాదని, సకాలంలో గుర్తిస్తే వ్యాధి ప్రబలకుండా నివారించవచ్చన్నారు. ప్రస్తుతం కుష్టువ్యాధిపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో భయపడుతున్నారని, ఇది అంటువ్యాధి కాదన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ, ఎంపీహెచ్‌ఈఓ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అర్హత ఉన్నవారికి పథకాలు అందాలి


మాట్లాడుతున్న ఎంఈఓ విజయకుమార్

కార్వేటినగరం: అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఎంఈఓ ఎం.విజయ కుమార్ అన్నారు. బుధవారం ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎంలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విజయకుమార్, అదనపు ఎంఈఓ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలల పునఃప్రారంభం కావడంతో హెచ్‌ఎంలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు పనులపై అవగాహన కల్పించారు. ఎస్ఎస్ఏ ఏఈ నాగభూషణ పాల్గొన్నారు.

స్వల్పకాలిక శిక్షణ కోర్సులకు దరఖాస్తులు

కార్వేటినగరం: నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఎస్‌డీసీ) న్యూఢిల్లీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో ఇస్తున్న స్వల్పకాలిక శిక్షణా తరగతులకు యువకులు దరఖాస్తులు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపల్ మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఐటీఐ ప్రిన్సిపల్ మాట్లాడుతూ పీఎం కౌశల్ వికాస్ యోజన 4.0 పథకం కింద అసోసియేషన్ ఎలక్ట్రీషియన్ కోర్సులో స్వల్పకాలంలో శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి కలిగి 18-30 ఏళ్లలోపు కలిగిన వారు దరఖాస్తులను 28వ తేదీ సాయంత్రంలోపు ఐటీఐ కళాశాలలో దరఖాస్తులను అందించాలని సూచించారు. వివరాలకు కార్వేటినగరం ఐటీఐ కళాశాలలో సంప్రదించాలన్నారు.

ఒకరికొకరు తోడుగా నిలవాలి


మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

పుత్తూరు రూరల్: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఒకరికి ఒకరు తోడుగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్(ఏపీ ఆర్‌సీఆర్ఈ) రాష్ట్ర సహాధ్యక్షుడు ఐ.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం పుత్తూరు విశ్రాంత ఉద్యోగుల భవనంలో జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు కేఆర్.శంకర్ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల నుంచి రిటైర్డ్ అయిపోయామని నిరుత్సాహ పడకుండా, వృద్ధాప్యంపైన పడిందని బాధపడకుండా తరచూ పలు సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 315 విశ్రాంత ఉద్యోగ సంఘాల్లో 3 లక్షలకు పైగా సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రతి జిల్లా సంఘంతో ప్రతి ట్రెజరీ పరిధిలోని సంఘాలు సమన్వయం చేసుకుంటూ ఒకరినొకరు సహకరించుకోవాలని సూచించారు. ఈ సమావేశం నిర్వహించడానికి పుత్తూరులో వేదికను ఏర్పాటు చేసిన స్థానిక సంఘ అధ్యక్షుడు బి.భాస్కర్‌రాజును అభినందించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జయరామనాయుడు, యుగంధర్‌రాజు, సిద్దయ్య, గుణశేఖర్‌రెడ్డి, గోపాల్, భాస్కర్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓలకు సన్మానం

కార్వేటినగరం: మండల పరిధిలోని ఉపాధ్యాయ సంఘ నాయకులు స్థానిక ఎంఈఓలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం మండలానికి ఇద్దరు ఎంఈఓలను నియమించిందన్నారు. అనంతరం ఎంఈఓ విజయకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని సూచించారు.

సారా స్వాధీనం


సారాతో పాటు నిందితుడు గోవిందయ్య అరెస్ట్ చూపుతున్న పోలీసులు

శ్రీరంగరాజపురం: సారా స్వాధీనం ఒకరు అరెస్ట్ అయిన సంఘటన మండలంలోని పాతపాల్యం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు పాతపాల్యం దళితవాడకు చెందిన శినయ్య కుమారుడు గోవిందయ్య (44) కమ్మరాయన గుట్ట సమీపంలో గల కాలువలో సారా తయారు చేస్తుండగా ఎస్ఐ షెక్షావలి తన సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 15 లీటర్లు సారాను స్వాధీనం చేసుకుని ఊటను ధ్వంసం చేశారు. గోవిందయ్యను అరెస్ట్ చేసి, కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

నగరి: మున్సిపల్ పరిధిలోని చింతలపట్టెడలో బుధవారం రాస్, టాటా ట్రస్టు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. తొలుత ద్రౌపదీ దేవాలయం వద్ద క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య పరీక్షలు ప్రారంభించారు. వైద్యసేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 137 మంది నేత కార్మికులు ఈ శిబిరంలో పాల్గొని వైద్యసేవలు అందుకున్నారు. బీపీ, షుగర్, హెపటైటిస్, గొంతు, రొమ్ము, గర్భసంచి సంబంధిత పరీక్షలు చేసుకున్నారు. కార్యక్రమంలో టాటా ట్రస్టు వైద్యులు పీవీ హేమంత్‌కుమార్, భార్గవ్, రెడ్డికుమారి, స్టాఫ్ నర్స్ మెహతాజ్, రాస్ అధికారులు రవి, అన్బళగన్, ప్రకాష్, కమల, సుధాకర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

పాలసముద్రం: మండల పరిధిలోని మహిళలు, బాలికలు, సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని మహిళా పోలీసులకు ఎస్ఐ సురేష్ తెలిపారు. బుధవారం మహిళా పోలీసులు మీ భద్రతకు మా భరోసా కార్యక్రమంలో భాగంగా పాలసముద్రం గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి దిశా చట్టం, మహిళలపై జరిగే దాడులు, సైబర్ నేరాల గురించి వివరించారు. సైబర్‌మిత్ర 1930, 1902కు డయల్ చేసి మహిళా పోలీసుల సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వం బాలిక, మహిళల, సైబర్ నేరాలపై ముద్రించిన కరపత్రాలను మహిళలకు అందించారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్


ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందిస్తున్న ఎంఈఓ విజయకుమార్

కార్వేటినగరం: విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంఈఓ ఎం.విజయకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఇండియన్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సెల్వం ఆధ్వర్యంలో మండల స్థాయిలో 9వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇండియా క్విజ్ ఆన్ ఫైనాన్సియల్ లిటరసీ 2023పై పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్య ఒక ఉన్నతమైన ఆయుధమని, వాటిని సరైన సమయంలో సద్వినియోగం చేసుకుంటే జీవితం ఉన్నత శిఖరాలకు చేరుకుంటుందన్నారు. విద్యార్థుల్లో ప్రతి ఒక్కరికీ చదువుల్లో పోటీతత్వం ఎంతో అవసరమని తెలియజేశారు. అనంతరం ఇండియన్ బ్యాంకు మేనేజర్ మనోజ్ మాట్లాడుతూ విద్యలో రాణించిన వారు ప్రపంచలో ఎక్కడైనా రాణించగలరన్నారు. చిన్నతనం నుంచే విద్యపై ఆసక్తి పెంచుకుని రాణించడానికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆల్ ఇండియా క్విజ్ ఆన్ ఫైనాన్సియల్ లిటరసీ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన బత్తెమ్మ, ఉమకు ప్రథమ బహుమతిని అందించారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో నిలిచిన కత్తెరపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు, తృతీయస్థానంలో నిలిచిన ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాంకు మేనేజర్ మనోజ్, అసిస్టెంట్ మేనేజర్ సెల్వం చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందించారు. మండలస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలో జిల్లాస్థాయిలో చిత్తూరులో పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గాయత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23 నుంచి మహాభారత ఉత్సవాలు

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో శుక్రవారం నుంచి 93వ మహాభారత ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు. పదిరోజుల పాటు జరిగే ఉత్సవాల్లో ప్రతి రోజూ ఉదయం అమ్మవారికి అభిషేక పూజలు, మధ్యాహ్నం భాగవతారిణి విజయకుమారి హరికథా కాలక్షేపం, రాత్రి శ్రీవేంటేశ్వర కళానాట్యమండలిచే వీధి నాటక ప్రదర్శన చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆనంద సౌండ్స్ ఆధ్వర్యంలో ఆలయాన్ని విద్యుద్దీపాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.